పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


జనగామ: విజేతలకు బహుమతుల ప్రదానం


బచ్చన్నపేట: కొన్నెలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న సీడీపీఓ రమాదేవి


రఘునాథపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు

సాక్షి, నెట్‌వర్క్: గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ప్రజాప్రతినిధులు, ఐసీడీఎస్ అధికారులు అన్నారు. జిల్లాలోని పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. అలాగే గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. పట్టణంలోని 13వ వార్డులో తల్లులకు పోషకాహార వంటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో రక్తహీనతపై అవగాహన కల్పించి విద్యార్థులకు ఐరన్ మాత్రలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ చిట్ల జయశ్రీ, ఐసీడీఎస్ సీడీపీఓలు, రమాదేవి, ఫ్లోరెన్స్, సూపర్‌వైజర్లు సుజాత, సావిత్రి, అనిత, సునీతాదేవి, కవిత, పూర్ణిమ, లావణ్య, ఎంపీఓ సుదీర్‌కుమార్, ఈఓ శ్రీకాంత్, 13వ వార్డు కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ రాజు, కో ఆప్షన్ సభ్యురాలు పానుగంటి రహేలా, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.


లింగాలఘణపురం: చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంపీపీ జయశ్రీ


స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న సీడీపీఓ ఫ్లోరెన్స్


జఫర్‌గఢ్: మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ అనిత


జనగామ రూరల్: ఏకశిల స్కూల్‌లో ఐరన్ మాత్రలు అందజేస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పూర్ణిమ


నర్మెట: యోగా చేస్తున్న మహిళలు

క్లుప్తంగా

ఎన్నిక

దేవరుప్పుల: దేవునిగుట్టతండా కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా ధరావత్ శ్రీనునాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ మండలఅధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం డీసీసీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా బానోత్ రమేశ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్, సహాయ కార్యదర్శిగా రమేశ్, కోశాధికారిగా శంకర్, యూత్ అధ్యక్షుడుగా బానోత్ నర్సింహ, ఉపాధ్యక్షుడుగా శ్రీను, సలహాదారుడిగా సక్రు, రాజన్న, కుమార్, నర్సింహ ఎన్నికయ్యారు.

పరామర్శ

చిల్పూరు: మండల కేంద్రంలోని చిల్పూరుగుట్టకు చెందిన ఎల్లమ్మగుడి చైర్మన్ నారగోని రాజు తండ్రి మల్లయ్య గుండె పోటుతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి చిల్పూరుగుట్టకు చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ రాజ్‌కుమార్, నాయకులు జనగాం యాదగిరి, కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి, మూల నాగరాజు, సంపత్ తదితరులు ఉన్నారు.

బీజేపీ నాయకుడికి..

దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డిగూడానికి చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్‌కు పితృవియోగం పొందగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి పరామర్శించారు. బుధవారం మృతుడు చంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సోమయ్య, పూసల శ్రీమాన్, శ్రీనివాస్, రమేష్ తదితరులు ఉన్నారు.

భూమి పూజ



పాలకుర్తి: మండలంలోని మల్లంపల్లిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సర్పంచ్ గిరగాని కుమారస్వామి బుధవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవరాయ సాయిలు, గుగులోత్ జమ్మి లాల్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

జనగామ రూరల్: శామీర్‌పేట శివారులోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని సేవాలాల్ సేనా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ డీపో అధికారికి వినతిపత్రం అందజేశారు. అనిల్, వెంకటేష్, వెంకి, మానస, శైలజ, దివ్య, సంగీత పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం



జనగామ: పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియా ప్లాట్ నంబర్–24లో అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యంను సివిల్ సప్లయీస్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారం మేరకు డీటీ ఇట్టబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. జనగామకు చెందిన జి.రమేష్ అక్రమంగా నిల్వ చేసిన సుమారు 38 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం(80 ప్లాస్టిక్ బ్యాగులు) స్వాధీనం చేసుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని బియ్యాన్ని చంపక్‌హిల్స్ ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్ శ్రీధర్‌రెడ్డికి అప్పగించినట్లు పేర్కొన్నారు.

ఆర్థికసాయం



తరిగొప్పుల: మండలంలోని పోతారంలో మృతి చెందిన మంచినీళ్ల కనుకయ్య కుటుంబ సభ్యులకు పలువురు ఆర్థికసాయం అందజేశారు. బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడు పని చేసిన బీఎస్ఆర్ హోటల్ హైదరాబాద్ స్టాఫ్ రూ.24 వేలు, గ్రామ వాసి మంచినీళ్ల రాజు రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. సత్తయ్య, రాజు, కృష్ణ, గాలయ్య, వెంకటస్వామి పాల్గొన్నారు.

3వ వార్డులో స్వచ్ఛ భారత్



జనగామ: పట్టణంలోని 3వ వార్డు బాలాజీనగర్‌లో బుధవారం స్థానిక కౌన్సిలర్ పగిడిపాటి సుధసుగుణాకర్‌రాజు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. దుర్గంధంగా మారిన డ్రెయినేజీల్లో పొక్లెయినర్ల ద్వారా మురుగును తొలగించారు.

ఓటు హక్కుపై అవగాహన

బచ్చన్నపేట: ఓటు హక్కు వినియోగంపై బుధవారం ఓటర్లకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ విశాలాక్షి ఆదేశాల మేరకు మండలంలోని మన్‌సాన్‌పల్లిలో బీఎల్ఓలు ఓటర్లకు అవగాహన కల్పించారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. బీఎల్ఓలు, ఓటర్లు పలువురు పాల్గొన్నారు.

మన టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నితిన్



స్టేషన్‌ఘన్‌పూర్: మన టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా సింగపురం నితిన్ నియమితులయ్యారు. ఈ మేరకు మండల కేంద్రంలో బుధవారం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ టి. శరత్ నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ గౌస్, కందుకూరి రమేష్, వంగ నాగరాజు, పొదల రత్నాకర్ పాల్గొన్నారు.

అందరితో స్నేహ పూర్వకంగా మెలగాలి


రికార్డులు పరిశీలిస్తున్న డీసీపీ సీతారాం

బచ్చన్నపేట: పోలీస్‌స్టేషన్‌కు సమస్యలతో వచ్చే వారితో పోలీసులు స్నేహపూర్వకంగా మెలగాలని డీసీపీ సీతారాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి రికార్డులను చూశారు. అనంతరం మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చే కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, వాయిదాలు వేయొద్దన్నారు. వినాయక మండపాల వద్ద అనుమతులు లేకుండా డీజేలు, మైకులు పెట్టకుండా చూడాలని తెలిపారు. ఎస్సై కంకల సతీష్, హెడ్ కానిస్టేబుల్ బదే రాజు, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, యాదగిరి, అనిల్, జమాలుద్దీన్, కరుణాకర్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణ భగవానుడి పల్లకీసేవ



జనగామ రూరల్: ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా శ్రీకృష్ణభగవానుడి పల్లకీసేవ నిర్వహించారు. కృష్ణాష్టమి నుంచి బుధవారం వరకు పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానుడు పల్లకీలో ఊరేగారు. భక్తులు శ్రీనాథ్, రమాదేవి, మల్లేష్, తులసిరాం, రాజు, సంతు, సోమయ్య, భూలక్ష్మి , రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

మేకలకు ఆహారంగా..


డివైడర్‌పై మొక్కలను తింటున్న మేకలు

పట్టణంలోని సిద్ధిపేట రోడ్డు ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో డివైడర్లపై వేలాది రూపాయలు ఖర్చు చేసి పెంచుతున్న మొక్కలు మేకలకు ఆహారంగా మారుతున్నాయి. పురపాలక సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో డివైడర్‌పై సుందరంగా పెరుగుతున్న మొక్కలు కాస్తా మోడు బారిపోయే పరిస్థితి నెలకొంది.

- జనగామ

జీపీకి ఫ్రీజర్, సిమెంట్ బెంచీల బహూకరణ


జీపీకి బాడీ ఫ్రీజర్, బెంచీలు బహూకరిస్తున్న రాజయ్యగౌడ్

రఘునాథపల్లి: మండలంలోని అశ్వరావుపల్లికి చెందిన అంబటి రాజయ్యగౌడ్ తన తల్లిదండ్రులు ఎల్లమ్మ–చంద్రయ్యగౌడ్ జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ (శవపేటిక), సిమెంట్ బెంచీలు బుధవారం బహూకరించారు. జనగామ శ్రీసాయి లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న రాజయ్యగౌడ్ గ్రామంలో సేవలు చేపట్టాడు. ఈ సందర్భంగా సర్పంచ్ తూముకుంట్ల సురేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్స్ 320 ఎఫ్ గవర్నర్ ఎస్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ సేవలతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. రూ. లక్ష విలువ గల ఫ్రీజర్, బెంచీలు అందజేసిన రాజయ్యగౌడ్‌ను సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ కె రాజశేఖర్‌రెడ్డి, జోన్ చైర్మన్ టి సిద్ధిమల్లయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నామాల బుచ్చయ్య, బీఆర్ఎస్ అధ్యక్షుడు అంబటి రాజమౌళి, రాజుగౌడ్, నిమ్మ రాంరెడ్డి, పొదల నాగరాజు, రాగుల అశోక్, లయన్స్ క్లబ్ సభ్యులు భుజంగరెడ్డి, మేటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి



బచ్చన్నపేట: మండలంలోని పడమటికేశ్వాపూర్‌లోని 400 ఏళ్ల క్రితం నిర్మించిన చెన్నకేశవ స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని గ్రామానికి చెందిన గూడ గోపాల్‌రెడ్డి, చల్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలోని ఆలయం వద్ద నూతనంగా స్థాపించనున్న 25 ఫీట్ల ధ్వజస్తంభం, అదే విధంగా శ్రీ వేంకటేశ్వర ఆలయం ఎదుట 45 ఫీట్ల ధ్వజస్తంభాలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వనం సదానందం , బండారి ఆంజనేయులు, గొట్టం వెంకట్‌రెడ్డి, జీడిపల్లి సత్తిరెడ్డి, తాండ్ర అఖిలేష్‌రెడ్డి, సురేష్, బాల్ నారాయణ, సత్తయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నవరాత్రులు నిర్వహించాలి


మాట్లాడుతున్న సీఐ పాటి నాగబాబు

నర్మెట: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా అధికారుల సూచనలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సీఐ పాటి నాగబాబు, తహసీల్దార్ మున్ననూరి వెంకన్న తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సర్కిల్ పరిధిలోని నర్మెట, బచ్చన్నపేట, తరిగొప్పుల మండలాల పీస్ కమిటీ అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. మంటప నిర్వాహకులు పోలీసు, తహసీల్దార్, విద్యుత్ శాఖ అధికారుల అనుమతులు తీసుకోవాలని, వారి సూచనలు, సలహాలు పాటిస్తూ గణేశ్ మండపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. డీజేలు వినియోగించరాదని, కార్యక్రమాల్లో సమయపాలన పాటించాలని నవరాత్రుల్లో, నిమజ్జన సమయంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని, సిబ్బందికి సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండి ఖాజామొహినుద్దీన్, ఎస్సైలు గైకాడి అనిల్ కుమార్, కంకెళ్ళ సతీష్, దూదిమెట్ల నరేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, మండపాల నిర్వాహకులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

లింగాలఘణపురం: మండలంలోని చీటూరులో బుధవారం పశుసంవర్ధకశాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గర్భకోశవ్యాధులకు చికిత్స అందజేశారు. కృత్రిమ గర్భధారణతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ భగవాన్‌రెడ్డి, డాక్టర్ అనితతో పాటు పశువైద్య సిబ్బంది, గోపాలమిత్ర రమేష్, వీరస్వామి, శోభన్‌లు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశం, ఎంపీటీసీ సోమలక్ష్మి, పశుగణాభివృద్ధి సంస్థ జనార్ధన్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, పాలకేంద్రం చైర్మన్ చెరువు నర్సింహులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి


ఎన్ఎస్‌యూఐలో చేరిన యువతతో వెంకట్

జనగామ రూరల్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ అన్నారు. బుధవారం జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్ ఆధ్వర్యంలో యువత ఎన్ఎస్‌యూఐలో చేరారు. ఈ సందర్భంగా వారికి వెంకట్ కండువా కప్పి ఆహ్వానించారు. అంతకు ముందు ప్రెస్టెన్ కళాశాల నుంచి చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. అనంతరం విజయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోకుట్ల ప్రవీణ్, డాక్టర్ రాజమౌళి, శిరీష, సుమంత్, వేణు, యశ్వంత్, అరవింద్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు


తరిగొప్పుల: బోనాలతో వెళ్తున్న మహిళలు

తరిగొప్పుల: మండలంలోని సోలిపురంలో గ్రామస్తులు బుధవారం ఘనంగా బోనాలను చేశారు. ఊర దేవతలకు కులాల వారిగా ముందుగా పూజలు చేసి గ్రామస్తులు అందరూ కలిసి దుర్గామాత గుడికి వెళ్లారు. మహిళలు అందరూ బోనాలు ఎత్తుకొని డప్పులు, ఒగ్గు డోళ్లు, జమిడీకల చప్పుళ్లతో శివసత్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా తరలివెళ్లారు. భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.

తాటికొండలో..

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండలో బుధవారం బోనాల సందర్భంగా యాదవ సంఘం వారు మేక పోతులతో బండి కట్టి బోనాలతో ఊరేగారు. ఒక్కరోజే పోచమ్మ, ఎల్లమ్మ, మహంకాళమ్మ బోనాలను చేయడంతో ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు


రఘునాథపల్లి: దీక్షలో కూర్చున్న నాయకులు

లింగాలఘణపురం: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారంతో రెండో రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎమ్మెస్పీ మండల ఇన్‌చార్జ్ నర్సింగ రవి, నాయకులు ముత్తయ్య, బీమయ్య, వెంకటయ్య, శ్రీనువాసు, ఎల్లయ్య, పరశురాములు, తిరుమలయ్య, సుధాకర్, నాగరాజు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం చేపట్టిన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలో రాష్ట్ర నాయకుడు చెరిపెల్లి యాదగిరి స్వామి, జేరిపోతుల సుధాకర్, ఎడవెల్లి సోమశేఖర్, చెరుపల్లి యాదగిరి స్వామి. జలగం నరేష్, సింగపురం మహేందర్ ఉన్నారు.

పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి

రఘునాథపల్లి: ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు కోరారు. మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట రిలే నిరహార దీక్షలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జ్ మడిపెల్లి శ్యాంమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్‌మాదిగ, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కొయ్యడ మల్లేష్‌మాదిగ, దర్శనాల రవి తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల: ఎస్సీ సామాజిక వర్గాల ఆర్థిక అసమానతలను తొలగించేందుకు తలపెట్టిన వర్గీకరణ బిల్లును చట్టసభల ప్రజాప్రతినిధులు అంకితభావంతో పార్లమెంటులో ఆమోదింపజేసేందుకు పాటుపడాలని ఎమ్మెస్పీ జిల్లా నాయకుడు సందెన రవీందర్ డిమాండ్ చేశారు. కామారెడ్డిగూడెంలో వర్గీకరణసాధన ఉద్యమ ఉధృతి కోసం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింత మొగులయ్య, ఉపాధ్యక్షుడిగా చింత అశోక్, ప్రధాన కార్యదర్శి వంశీ, కార్యదర్శిగా అశోక్, కోశాధికారిగా సాగర్, కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు.

పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలి


దేవరుప్పుల: పదోన్నతి ఉత్తర్వులు అందజేస్తున్న ఎంపీపీ సావిత్రి

పాలకుర్తి: పంచాయతీ కార్యదర్శిలు గ్రామాల అభివృద్ధికి బాధ్యతగా పనిచేయాలని ఎంపీపీ నల్లా నాగిరెడ్డి అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించడంతో బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు క్రమబద్ధీకరణ పత్రాలను ఎంపీపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వనపర్తి అశోక్‌కుమార్, ఎంపీఓ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ పుష్పలత, పంచాయతీ కార్యదర్శులు యుగేందర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

దేవరుప్పుల: తెలంగాణ పునర్నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటనిలుపుకున్న తరుణంలో కార్యదర్శులు కృతజ్ఞతగా విధులు నిర్వర్తించాలని ఎంపీపీ బస్వ సావిత్రి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం గ్రేడ్–4 పదోన్నతి కల్పించే ఉత్తర్వులను ఎంపీడీఓ సురేష్‌కుమార్‌తో కలిసి అందజేశారు. సంఘం ప్రతినిధులు అమరేందర్, సంపత్, సాంబశివరెడ్డి, మధుకర్, అశ్విని, క్రాంతి, సంధ్యరాణి తదితరులు పాల్గొన్నారు.

నూతన పద్ధతులతో అధిక దిగుబడులు



చిల్పూరు: నూతన పద్ధతులను అవలంబిస్తే పంటల్లో అధిక దిగుబడులు పొంద వచ్చని కడియం యువసేన అధ్యక్షుడు, రైతు కన్నెబోయిన మల్లేష్ యాదవ్ అన్నారు. మండలంలోని పల్లగుట్టలో బుధవారం డ్రోన్ ద్వారా వరి పంటపై పురుగు మందు పిచికారీ చేసే విధానంపై రైతులకు అగ్రికాఫిటా సమస్త సంస్థవారు రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుగు, కలుపు నివారణ కోసం డ్రోన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. బొట్టు చేరాలు, దార అశోక్‌పాల్, జంగిటి రేణుక, రత్నాకర్‌రెడ్డి, కుంచాల సంపత్ రాజు, వెంకన్న, బాసెట్టి జయప్రకాష్ ఉన్నారు.